


# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 15 అక్టోబర్ 2023 | పేజీలు:7


## తండ్రికి బాసటగా కూతురు

**నడిగుడెం అక్టోబర్ 14 మనం న్యూస్:** మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అభిమల్ల కృష్ణ గత 20 సంవత్సరాలుగా సైకిల్ పంచర్ షాపు మీదనే జీవనం సాగిస్తు వస్తున్నారు. తన తండ్రి దుకాణంలో చేదోడువాదోడుగా కూతురులు శ్రీవాణి, సంధ్య సైకిళ్లకు పంచర్లు వేస్తు తన తండ్రికి బాసటగా నిలుస్తున్నారు. స్థానికులు వీరిని చూసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు. ఒక పక్క చదువుకుంటునే మరోపక్క తండ్రికి ఇలా సహాయం చేస్తు, కొడుకులేని లోటును తీరుస్తున్నారని, నిరుపేద కుటుంబమైన వీరికి సొంత ఇల్లు, జాగలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం, సేవతత్పరులు స్పందించి వీరికి సొంతింటిని కల్పించాలని కోరుతున్నారు.



తండ్రికి సాయపడుతున్న కూతుర్లు

## ఉత్తమ పాలకులను ఎంపిక చేసుకునే అవకాశం పౌరులకు ఉంది: కలెక్టర్





**సూర్యాపేట అక్టోబర్ 14 మనం ప్రతినిధి:** ప్రజాస్వామ్య దేశంలో ఉత్తమ పాలనను అందించే స్వేచ్ఛ, హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అది భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారానే లభిస్తుందని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నీరుపోసి మొక్కను బ్రతికించు కొందాం- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అనే పిలుపుతో 60 ఫీట్ల రోడ్డునుండి కళాశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, రిసోర్స్ పర్సన్, మున్సిపల్ సిబ్బందితో కలిసి భారీ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో కీలకమైందన్నారు. ఒక్క ఓటుతో సమజాన్ని ఎంతో ప్రభావితం చేయవచ్చునని పేర్కొన్నారు. చెట్లు ప్రగతి మెట్లని, ప్రతి జీవి బ్రతుకేందుకు అవసరమయ్యే ఆక్సిజన్‌ను స్వచ్ఛమైన గాలి ద్వారా చెట్లు అందిస్తాయని, ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్కను పెంచి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు **మిగతా 2లో...**

## ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదును తీసుకెళ్లవద్దు

- **జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా**



**భువనగిరి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనల ప్రకారము ఎవరు కూడా 50 వేల రూపాయల కన్నా ఎక్కువ నగదును తమ వద్ద ఉంచుకొని ప్రయాణం చేయరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జెండగె హనుమంత్ కొండిబా నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు ఎఫ్.ఎస్.టి. బృందాలు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న రూ. 50 వేలకు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులతో ఆయన శనివారం నాడు సమావేశమయ్యారు. విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో జిల్లా సహకార అధికారి కార్యాలయం ఉందని తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తములో నగదు తెసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్ళేవాళ్ళు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకొనుటకు సరైన ఆధారాలతో ధరఖాస్తు చేసుకోవడానికి గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీనివాస రావు చరవాణి నెంబర్ 9100115660 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశములో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా సహకార అధికారి ఎన్. శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరీ అధికారి ఆర్.సురేశ్ పాల్గొన్నారు.



## మహావీర్ టౌన్‌షిప్‌లో ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట అక్టోబర్ 14 మనం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి డొంక రోడ్డులో గల మహావీర్ టౌన్‌షిప్‌లో శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలు, కోలాటాలతో నృత్యం చేశారు. ఈ వేడుకల్లో బుక్క విజయ, శ్రీలత, స్నేహ, మానస, జ్యోతి, లలిత, రేణుక, లావణ్య, మన్నెమ్మ, సుమతి, బుజ్జి, నాగమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దుల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ ఆర్. వి కర్ణన్**

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 14,(మనం న్యూస్)** ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారులు తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం అడవి దేవులపల్లి మండల పరిధిలోని చిట్యాల గ్రామం నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేశారు. దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రే టెడ్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా **మిగతా 2లో...**




అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్

**3లో**

---

బుద్ధవనంలో ఘనంగా దమ్మ దీక్ష దినోత్సవం

**5లో**

---

ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**7లో**


## అభివృద్ధికి నిదర్శనం ట్యాంక్‌బండే: ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 14 మనం న్యూస్:** సూర్యాపేటలోని సద్దుల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీర్చిదిద్దారని అభివృద్ధికి ట్యాంక్‌బండే నిదర్శనమని ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మంత్రి సతీమణి గుంటకండ్ల సునీతజగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌లోని తమ నివాసంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, పాటలు పాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తింపునిచ్చారని, రాష్ట్రం సిద్ధించకముందు అప్పటి నాయకులు ఆలోచనే చేయలేదని, రాష్ట్ర మహిళల పక్షాన కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకని తీసుకొచ్చారని, ఆ పథకాలే కేసిఆర్‌ను మహిళా పక్షపాతి **మిగతా 2లో...**



## ఉత్తమ పాలకులను ఎంపిక చేసుకునే అవకాశం పౌరులకు ఉంది: కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

కృషి చేయాలని సూచించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వలన మొక్కలు ఎండిపోయే స్థితికి వచ్చాయని, మొక్కలకు నీరు అందించి వాటిని పెంచే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించి మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, డిఆర్‌డిఓ పిడి కిరణ్‌కూమార్, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ఎఓ సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయాధికారి రామారావు నాయక్, సిపిఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల అధికారి తిరుపతయ్య, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎంసిఎంసి పై పాత్రికేయులతో అవగాహన సదస్సు**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ఎంసిఎంసి(మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ) పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జర్నలిస్టులు ఎంసిఎంసి పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, దిన పత్రికలో పెయిడ్ వార్తలు, ప్రకటనలు, డిఐపిఆర్, డిఎవిపి రేట్ల ప్రకారం అంచన వంటివి కమిటీ పరిశీలించి చర్యలను తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎంసిఎంసి పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి కలెక్టరేట్ ఏర్పాటు చేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రమేష్‌కూమార్, డిఈఐఈ మల్లేషం, పిడి కిరణ్‌కూమార్, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డిఎంఓ శర్మ, మీడియా ప్రతినిధులు, కమీటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజి తరువాయి)



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అడవి దేవులపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.



మండలం లో పోలింగ్ బూత్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ పి.వెంకటగిరి, తహసీల్దార్ సురేష్ బాబు, మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ, ఎంపీడీవో షరీఫ్, ఎస్సై హరిబాబు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో సడక్ బంద్



సడక్ బంద్‌ను నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేస్తున్న దృశ్యం

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 14 మనం న్యూస్:** టిఎస్ పిఎస్సి ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా అందులోని సభ్యులను తొలగించాలని డిమాండ్ చేస్తు శనివారం అఖిల పక్ష నాయకులు సడక్ బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో సూర్యాపేట విజయవాడ జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ..... ప్రశ్న పత్రాల లీకేజీ, అమ్మకం వ్యవహారాలలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 16 పరీక్ష పత్రాలను అమ్ముకుని లీకేజీ పాల్పడ్డారని ఆరోపించారు. చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని, అభ్యర్థులకు రూ. 3లక్షల చోప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సిని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని కోరారు. డీఎస్సీ పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని అన్నారు. నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ నిరసనలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, తెలంగాణ జన సమితి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, అంజద్ అలీ, కొత్తపల్లి శివకూమార్, డేవిడ్‌కూమార్, కుంట్ల ధర్మార్జున్, మట్టిపల్లి సైదులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### – ముస్తాబైన కనకదుర్గ అమ్మవారి దేవాలయం



అలంకరణలో కనకదుర్గదేవి

**హుజూర్‌నగర్, అక్టోబర్14, మనంన్యూస్:** పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయం, టీచర్స్ కాలనీలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుండి 9రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దసరా పండుగ సందర్భంగా నేడు అక్టోబర్ 15 నుండి 23వరకు శర న్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించి అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనాన్ని కల్పించి అన్ని ఏర్పాటులు చేసిన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మహగణపతి పూజ, పుణ్యాహవ చనం, నవగ్రహ ఆరాధన, అర్చనలు, మంత్రపుష్ప నీరాజనాలతో ప్రత్యేక పూ జలు, కుంకుమార్చనలు, లలితస హస్రనా మపారాయణలు, గుడి సేవలు జరుగు తాయన్నారు 9రోజులు 9అవతా రాలలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనాన్ని అందించను న్నారు. శనివారం రోజు అమ్మవారిని బాలప్రసూనాంబిక దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.15న ఆదివారం అమ్మవారిని రజతకవచాలంకృత శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా,16న సోమవారం గాయత్రిదేవి, 17 మంగళవారం రోజు అన్నపూర్ణదేవిగా, 18 బుధవారం శ్రీమహలక్ష్మి దేవి, 19 గురువారం రోజు వనదుర్గాదేవి, 20న శుక్రవారం శ్రీ సరస్వతిదేవి, 21న శనివారం లలిత త్రిపుర సందరిదేవిగా, 22న ఆదివారం దుర్గాదేవిగా, 23న సోమవారం శ్రీమహిషాసురమర్దిని దేవి మరియు రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి పూజలు చేయన్నున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చే సేందుకు అన్ని ఏర్పాటులు చేసిన్నట్లు వారు తెలిపారు. మండపాల్లో ప్రత్యేక పూజలు... పట్టణంలోని పలు వార్డుల్లో అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అభివృద్ధికి నిదర్శనం ట్యాంక్‌బండేః ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్



(మొదటి పేజి తరువాయి)

అనటానికి నిదర్శమన్నారు. కేసిఆర్ పాలనలో మహిళలకు సముచిత గౌరవం లభించిందని పేర్కొన్నారు. గతంలో ఇప్పటి ట్యాంక్‌బండ్‌కు రావాలంటే ప్రజలు ఇబ్బంది పడేవారని, బతుకమ్మను ఆడాలంటే ఇబ్బంది ఎదురయ్యేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మహిళలు ఎంతో సంతోషంగా ఆటలు పాటలు పాడుకుంటు ఘనంగా నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా గౌర మ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కౌన్సిలర్‌లు గండూరి పావనికృపాకర్, నిమ్మల స్రవంతిశ్రీనివాస్‌గౌడ్, వల్దాస్ సౌమ్యజానీ, ఢీల్లీ పావని, మాధవి, పద్మ, అంజమ్మ, కరుణశ్రీ, సల్మా, విజయ, లక్ష్మి మకట్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ దగ్గర నగదు పట్టివేత



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 14, (మనం న్యూస్)** రానున్న శాశనసభ ఎన్నికలు సందర్భంగా మండల పరిధి సమీపంలో గల సాగర్ టైల్ పాండ్ దగ్గర ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడ మైనది. చెక్ పోస్ట్ లో తనిఖీ లో భాగముగా ఓ వాహన దారుని దగ్గర ఎలాంటి ఆధారాలు చూపకపోవడం తో 1,11,000/- రూపాయలు నగదు సీజ్ చేయడమైనదని పోలీస్లు తెలిపారు..శనివారం తనిఖీలలో భాగముగా మండల పరిధిలో 12 లీటర్ల సారాయి మరియు 6 బెల్ట్ షాప్ లో 30 లీటర్ల మందు ను సీజ్ చేసిన ట్లు ఎస్. ఐ హరిబాబు తెలిపారు.

## భూ ఆక్రమణ



బాధితులతో సిపిఎం నాయకులు

**తిరుమలగిరి అక్టోమర్ 14 మనం న్యూస్:** మండల పరిధిలోని బండపల్లి గ్రామ పంచాయితీలో 38వ సర్వే నె ంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో పేదలు శనివారం ఇంటి స్థలాల కోసమని గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేక పెంపకదారుల సంఘం జిల్లా అద్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ.... బండ్ల పల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ కులాలకు చెందిన అనేక మంది నిరుపేదలు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తుందన్న ఆశతో నిరాశకు గురైన నిరుపేదలు ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో సూమారు 100 మంది పేదలు నివాసం కోసం గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారని, తక్షణమే అధికారులు ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలని కొరారు. బారాసా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోసపూరిత వాగ్దానలతో హమీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోక సరిత,ఏపూరి పద్మ, ప్రభాకర్, మరియమ్మ, నరేష్, రాములు, రేణుక, శీరిష, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు పూర్తిస్థాయి సాగర్‌నీరు విడుదల చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాండు



మాట్లాడుతున్న పాండు

**హుజూర్‌నగర్,అక్టోబర్14,మనంన్యూస్:** నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారపు పాండు అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని ముత్యాలబ్రాంచ్ కెనాల్ క్రింద హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని పూర్తిస్థాయిలో సాగునీరు రాకపోవడం వలన వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే సాగు నీటిని విడుదల చేయాలన్నారు. ఈనెల 17,18న సూర్యాపేటలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పార్టీ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీసభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం శ్రీను, పాశం వీరబాబు, పిన్నపరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకన్న, పాశం వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు, వీరస్వామి, సాంబయ్య, వీరస్వామి, సోమయ్య, వీరబాబు, పర్వతాలు పాల్గొన్నారు.

# మహిళకు కుట్టుమిషన్ అందజేత



అందజేస్తున్న దృశ్యం

**హుజూర్‌నగర్,అక్టోబర్14,మనంన్యూస్:** నిరుపేద మహిళలకు సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా పట్టణ వాసవిసేన కమిటీ ఆధ్వర్యంలో వజ్రపు శ్వేత అనే నిరుపేద మహిళకు ముక్కా పృద్వీకుమార్ ఆర్థిక సహకారంతో కుట్టుమిషన్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ..... వాసవిమాత ఆశీస్సులతో నిరుపేదలైన వారికి సేవ సహాయం అందించాలనే లక్ష్యంతో వాసవిసేన ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేసి నిరుపేద కుటుంబానికి ఆర్థిక స్వాలంభన కల్పించడం అభినందనీయమని దాత ముక్కా పృథ్వీకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముక్కా రాజ్యలక్ష్మి, తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్పీ రాహుల్ పాత్రికేయులతో చిట్‌చాట్



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ

**సూర్యాపేట అక్టోబర్ 14 మనం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలను స్వీకరించిన రాహుల్ హెగ్డే శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో కాసేపు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ...... ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బందికి సహకరిస్తు, ముందుకు సాగాలని ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకుని సోషల్ మీడియా, ప్రింట్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు జిల్లాలో జరుగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తామని, పాత్రికేయులుకూడా తగిన సలహాలు సూచనలు అందించవచ్చునని పేర్కోన్నారు. అనంతరం ఎస్పీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌ను మర్యాధపూర్వకంగా కలిశారు.

# క్రీడలతో స్నేహభావం



క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు

**నడిగుడెం అక్టోబర్ 14 మనం న్యూస్:** క్రీడలతోనే స్నేహభావం పెరుగుతుందని అనెపర్తి సేవాదళం ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... క్రీడలలో పాల్గోనటంతో దేహదారుడ్యానికి దోహదపడుతాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. కొద్ది సమయం క్రీడకారులతో కలిసి ఆటలు ఆడి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బాణాల కవిత, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, గోపి, విజయరామారావు, మానవహక్కుల రక్షణ సమితి స్టేట్ ప్రసిడెంట్ పందిటి క్రాంతి కూమార్, శివ, సుధీర్, వెంకన్న, శ్రీను, వంశీ, శ్యామ్, విజయ్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

**గరిడేపల్లి,అక్టోబర్14,మనంన్యూస్:** ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వజన పాల్గొని మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హరితహారంలో నాటిన మొక్కలకు నీరుపోందాం ఓటుహక్కును వినియోగించుకుందాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలకు నీరు పోసి ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మౌలనా, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఐకేపీ గ్రామపంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఓటర్లు పాల్గొన్నారు.

# గాదరి భద్రయ్య కుటుంబానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్14(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామ సర్పంచ్ గాదరి శాంతమ్మ భర్త గాదరి భద్రయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్థీవ దేహానికి తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన గాదరి సరిత ఇటీవల మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, వల్లపు గంగయ్య, గ్రంథాలయ చైర్మన్ పందిరి యుగేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కేసీఆర్ బిడ్డకు ఒక న్యాయం మా పిల్లలకు ఒక న్యాయమా



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న యువకులు

**నడిగూడెం, అక్టోబర్14(మనం న్యూస్):** కేసీఆర్ బిడ్డకు ఒక న్యాయం మాపిల్లలకు ఒక న్యాయమా అని నిరుద్యోగ జేఏసీ నాయకులు వేపూరి సుదీర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత ఎంపీగా ఓడిపోగానే ఎమ్మెల్సీ కోటాలలో ఎమ్మెల్సీ ఇచ్చి ఉద్యోగం తన కూతురుకు ఉద్యోగ భర్తీ చేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు ఉపాధి దొరుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ నిరుద్యోగులు ఆత్మహత్యలకు కారణమయ్యారని విమర్శించారు. గ్రూప్-2 పరీక్ష రద్దు కావడంతో విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆకుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కొవ్వత్తులతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగులు నాగరాజు, వీరాచారి, సతీష్, వెంకన్న, గోపాల్, ఎల్లయ్య, గోపి, ఆకాష్, అశోక్, యాకూబ్, అజయ్, మల్లిఖార్జున్, రోహిత్, శ్రీకాంత్‌వికాస్, ఇంతియాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కలను రక్షిచ్చే కార్యక్రమం



మొక్కలకు నీళ్లు పోస్తున్న దృశ్యం

**తిరుమలగిరి, అక్టోబర్14(మనం న్యూస్):** నీరు పోసి మొక్కలను బతికించండి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొండ గ్రామంలో శనివారం మొక్కలకు నీరుపోసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళా సంఘం నాయకురాళ్లు, విఓఏలు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్తేర్, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీవో మారయ్య, పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, విఓఏలు, మహిళా సంఘం సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బుద్ధ వనాన్ని చూచి మైమరిచిన దక్కన్ కాలేజీ విద్యార్థులు

- విశిష్టతలను వివరించిన శివనాగిరెడ్డి
- బుద్ధవనం శిల్పాలు అదరహో
- దెక్కన్ కాలేజీ విద్యార్థుల కీరింతలు వివరాలను వెల్లడించిన ఈమని శివనాగిరెడ్డీ



**నాగార్జునసాగర్ అక్టోబర్, 14 మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టుకు తమను ఎంతో ఆకట్టుకుందని, పూణేలోని దెక్కన్ కాలేజీలో, ఎం.ఏ. పురావస్తు శాస్త్రం చదువుతున్న విద్యార్థులు అన్నారు. ఆచార్య గన్ వీర్ ఆధర్యంలో 40 మంది విద్యార్థులు, బుద్ధ క్షేత్రాల అధ్యయనంలో భాగంగా శనివారం నాడు వారు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య ఆదేశాలపై, బుద్ధవనం ప్రాజెక్టు బుద్దిస్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి దెక్కన్ కాలేజీ విద్యార్థులను బుద్ధవనంలోని ఎంట్రన్స్ ప్లాజా, బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూప వనం మహాస్తుపాల గురించి వివరించగా, వారు ఆసక్తికరంగా విని బుద్ధ వనం లాంటి బుద్ధ వారసత్వ తీన్మార్కును మేమెక్కడ చూడలేదన్నారు. బుద్ధుని జీవిత జాతక కథలు, బుద్ధ చిహ్నాలు, వాస్తు విశేషాలు పై విద్యార్థుల ప్రశ్నలకు శివనాగిరెడ్డి సాదరంగా సమాధానాలు ఇచ్చారు. బుధవారం శిల్ప సౌందర్యం తమను మంత్రముగ్ధుల్ని చేసిందని, నిర్మాణాలు అదరహో అనిపించాయని వారన్నట్లు శివ నాగిరెడ్డి చెప్పారు.

# తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**జాజిరెడ్డిగూడెం,అక్టోబర్14(మనంన్యూస్):** ఈనెల 29 తిరుమల గిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. శనివారం రామన్నగూడెం, కుంచమర్తి, కొత్తగూడెం, వేల్పుచర్ల, అడివెంల, ఉయ్యాలవాడ గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, బొడ్డు రామలింగయ్య, మండల గ్రంధాలయ అధ్యక్షుడు పందిరి యుగేందర్, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, చిర్రబోయిన వెంకన్న, హమీద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ కుటుంబానికి ఆర్దిక సాయం అందజేత



ఆర్ధిక సాయం అందజేస్తున్న దృశ్యం

**తిరుమలగిరి, అక్టోబర్14(మనం న్యూస్):** ట్రాక్టర ప్రమాదంలో మృతి చెందిన చీమల కుమార్ కుటుంబానికి తిరుమలగిరి పట్టణ యాదవ సంఘం రూ. 35వేలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, గాదరబోయిన నగేష్, పనికెర యాదగిరి, చిలుకల లింగయ్య, ఏనుగుల నాగన్న, డైరెక్టర్ వేల్పుల లింగయ్య, లంగయ్య, జక్కుల రమేష్, ఎర్రయ్య, సాంబయ్య, ఉప్పలయ్య, రాములు, వీరేష్, చిన్న లింగయ్య, అంజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడే కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశం



**నిడమనూరు, అక్టోబర్14(మనం న్యూస్):** నేడు నిడమనూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం శనివారం నాడు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొనున్నారు

# నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవద్దు: ఏనూత్తుల మహేందర్



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 14 (మనం న్యూస్):** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎవరు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా, మండలం ఆత్మకూర్ (యం )మండల అధ్యక్షుడు ఏనూత్తుల మహేందర్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఆత్మహత్యలకు కారణం సీఎం కేసీఆర్ అని విమర్శించారు. ఈ పరిస్థితులకు కారణం కేసీఆర్ 10సంత్సరకాల పాలనే అని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తాను ఇలాంటి పరిస్థితులను చూస్తాననీ అనుకోలేదని, రాష్ట్రం ఏర్పడటానికి కారణమైన విధ్యార్థులనే విస్మరించిందని, విద్యార్థులు అధైర్య పడవద్దని, జీవితంలో వచ్చే ప్రతి కష్టాన్ని తట్టుకుంటూ లక్ష్యం వైపు వెళ్ళాలని, ప్రభుత్వ ఉద్యోగం ఒక అవకాశం మాత్రమే. అది మాత్రమే అంతిమ లక్ష్యం కాదని పోరాడుతు ఉండాలి అని అన్నారు.

# ఆలేరులో గొంగిడి సునీత గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తాం

- కాటబత్తిని నీ పదవికి రాజీనామా చెయ్
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడే మహేందర్



**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 14 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడే మహేందర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మచ్చలేని వ్యక్తి అని గొంగిడి సునీత దంపతులు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారని వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి కోవాలని మంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. యాదగిరిగుట్ట పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నామని, ఆయనకు ఎమ్మెల్యే సునీత ఎన్నో పదవులు కట్టబెట్టారని అయినా ఆయన పార్టీని వీడడం సరియైన నిర్ణయం కాదని, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి పార్టీని వీడాలని అన్నారు. బీర్ల ఐలయ్య రియల్ ఎస్టేట్ దందా చేసి సంపాదించిన డబ్బుతో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే పోటీ చేస్తున్నానని ప్రచారం చేసుకుంటున్నారని ఆయనను ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 14(మనం న్యూస్)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని గొంగిడి సునీత తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజించే ఆచారం ఒక్క తెలంగాణలోనే ఉన్నదని,పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగను రాష్ట్రంలోని మహిళలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ఆంటీ పాటలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు.



# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదు

**చిట్యాల, అక్టోబర్ 14(మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎలక్షన్ కోడ్ సందర్భంగా బతుకమ్మ చీరలకు గిరాకీ పెరిగింది. మహిళలకు ఇవ్వవలసిన బతుకమ్మ చీరలను ఎలక్షన్ కోడ్ ఉన్నందువల్ల నాయకుల విగ్రహాలకు ఈ చీరలను కప్పుతున్నారు. గతంలో విగ్రహాలకు మాస్క్ వేయడానికి పేపర్లను, వైట్ బ్యానర్లను వాడేవారు. కానీ ఇప్పుడు విగ్రహాలకు మాస్క్ వేయడానికి ప్రభుత్వం ఎంతో ప్రేమతో మహిళలకు బతుకమ్మ కానుకగా పంపబడిన చేనేత చీరలను వాడుతున్నారు. ఈ సంఘటనను చూసి గ్రామ ప్రజలను, మహిళలు అవాక్కవుతున్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించాలని వెలిమినేడు ఎంపీటీసీ,ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప -నరసింహ కోరారు. ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదు అని అధికారులని, ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# ఘనంగా పంచామృత అభిషేకం



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 14(మనం న్యూస్)** అమావాస్య సందర్భంగా శ్రీ మహిషాసుర మర్ధిని మాత కు ఉపచారిక స్నానం, పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించినారు. ఆలయ పూజారి రామ్మోహన్ ఆధ్వర్యంలో నిత్య గోత్ర నామ పూజ లో ఉన్న భక్తుల గోత్ర నామాలతో శ్రీ సూక్త పూర్వకం గా, లలితా అష్టోత్తరం, ఖడ్గమాల స్తోత్రములతో, భూ సూక్త, దుర్గాసూక్త పారాయణములతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

# బుద్ధవనంలో ఘనంగా దమ్మ దీక్ష దినోత్సవం



**నాగార్జునసాగర్ అక్టోబర్ 14 మనం న్యూస్:** బుద్ధవనం ప్రాజెక్టులో శనివారం ధమ్మ దీక్ష దినోత్సవం ఘనంగా జరిగిందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించిన అక్టోబర్ 14న బౌద్ధులు ధర్మదీక్ష దినోత్సవంగా జరుపుకుంటారని ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నాగపూర్ నాగలోక బుద్ధ విహార్ లో నాగార్జున ఇనిస్టిట్యూట్ అధ్యక్షులు లోకమిత్ర, తెలంగాణ ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి, పాల్గొన్నారని ఆయన అన్నారు. సికింద్రాబాద్ లోని మహా బోధి బుద్ధ విహార్ కు చెందిన బౌద్ధ బిక్షువు సంఘ పాల బౌద్ధ ధర్మ విశిష్టతపై ప్రసంగించారు. లోకమిత్ర మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలకు బుద్ధుని బోధనలు శరణ్యమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా బుద్ధుని మార్గాన్ని అనుసరించి ఐదు లక్షల మందితో బౌద్ధాన్ని స్వీకరించారని సమాజంలో ఇప్పటికి కొనసాగుతున్న అసమానతలను తొలగించి సమ సమాజాన్ని స్థాపించడానికి కృషి చేశారన్నారు. ఆచార్య లింబాద్రి మాట్లాడుతూ బుద్ధుని బోధనలు అంబేద్కర్ రచనలు నేటి తరానికి మార్గదర్శకాలని బౌద్ధ సంస్కృతి పరిరక్షణకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కృషి కొనియాడ తగిందని అన్నారు. బుద్ధవనం బౌద్ధ విషయ నిపుణుడు, పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి లోకమిత్ర ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులో అనువదించారు అనంతరం బుద్ధవనం ఓఎస్డి కె.సూధన్ రెడ్డి ఆధ్వర్యంలో అతిథులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూజిలాండ్ నుంచి వచ్చిన బౌద్ధాభిమాని శ్రీధర్, నల్గొండకు చెందిన గోనా రెడ్డి, బెల్లి యాదయ్య, బుద్ధవనం అధికారి డిఆర్ శ్యామ్ సుందర్ రావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలి



### -ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, అక్టోబర్ 14,(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులంత సమిష్టిగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. నకిరేకల్ పట్టణ కేంద్రంలో సువర్ణ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నకిరేకల్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ... బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్ళి సీఎం కెసిఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు. తెలంగాణలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు యల్లపు రెడ్డి సైధి రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమ యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా రాణి కృష్ణ మూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, కొండ జానయ్యగౌడ్, సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకన్న, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## బంగారుబాబుకు కెమిస్ట్రీలో డాక్టరేట్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 14 (మనం న్యూస్):**నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కేశవాపురం విలేజ్‌కు చెందిన ఆలంపల్లి బంగారు బాబు ఆర్గానిక్ కెమిస్ట్రీలో నానో పదార్థాలు, అనువర్తనాలపై చేసిన పరిశోధనలకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్(పీహెచ్ డీ) ప్రధానం చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గడచిన13 ఏళ్లుగా వివిధ ప్రభుత్వ కాలేజీల్లో అధ్యాపకునిగా పనిచేశారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ లోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్ గా సేవలందిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ఎకె. భవానీ పర్యవేక్షణలో నానో పదార్థాలు, అనువర్తనాలపై బంగారు బాబు పరిశోధనలను చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేయడంపై ఎస్ఐ బాబు, పీసీలు సంద్రాల సైదులు, గుండెబోయిన నాగరాజు, పరమేష్, ప్రశాంత్ అభినందించారు. పేద మధ్యతరగతి ఫ్యామిలీకి చెందిన బంగారు బాబు ఎన్ని ఇబ్బందులు తలెత్తిన తన ప్రతిభ ద్వారా లక్ష్యాన్ని చేరుకొని ప్రసిద్ధి చెందిన ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి కెమిస్ట్రీలో డాక్టరేట్ సాధించడం తమకు గర్వంగా ఉందని మిర్యాలగూడ శాంతినికేతన్ డిగ్రీ కళాశాల మిత్ర బృందం తెలిపింది.

# పారుపల్లి గ్రామం- కాంగ్రెస్ పార్టీకి కంచుకోట

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 14 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలోని పారుపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్టలోని బీర్ల ఐలయ్య నిలయంలో పారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు తదనంతరం ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విసిగి చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రాజపేట మండలం పారుపల్లి గ్రామం



నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,పారుపల్లి గ్రామానికి చెందిన ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మరెడ్డి,మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు,మాజీ సర్పంచ్ వీరయ్య,పాల సంఘం ఛైర్మన్ కాలే నరసింహులుతో పాటు మండలంలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు తదితరులు,సుమారు 200మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా అలేరు అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి విడుదలను కొనసాగించాలి..!

### సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి..!

### మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 14 (మనం న్యూస్):** నాగార్జున సాగర్ ఆయకట్టులో వరి పంట పొట్ట దశకు చేరుకున్న నేపథ్యంలో నీటి విడుదలను వారా బందీ విధానంలో కాకుండా కంటిన్యూగా సుమారు 20 రోజుల పాటు కొనసాగిస్తే వరి పంట చేతికి వస్తదని ఈ అంశాన్ని సీఎం కేసీఆర్ పరిశీలించాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. వర్షాలతో సాగర్ డ్యాం ద్వారా వరి పంటకు సాగు అందుతుందని భావించిన రైతులు బోర్లు, బావుల కింద వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరిన తరుణంలో సాగునీరును 20 రోజులు కొనసాగించి వరి పంటను రక్షించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు సైదిరెడ్డి, గోవిందరెడ్డి, మన్నెం లింగారెడ్డి ఉన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

### - గ్రామ ఇన్చార్జి పుట్ట వీరేష్ యాదవ్



**భువనగిరి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఈనెల 16 న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని భువనగిరి మండలం ఎర్రంబెల్లి గ్రామం గ్రామా ఇన్చార్జి పుట్ట వీరేష్ యాదవ్ అన్నారు. ఆశీర్వాద సభను ఉద్దేశించి మాట్లాడుతూ జన సమీకరణ గురించి చర్చించి గ్రామం నుండి మహిళలను యువకులను అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గాదే యశోద బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిటి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ గొర్ల రాములు యాదవ్, బూతు కన్వీనర్ నాలపట్ల రాజు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సాయి రెడ్డి, నరేందర్ రెడ్డి, గొర్ల ఐలయ్య యాదవ్, లవణం ఆంజనేయులు, సైరెడ్డి కొండల్ రెడ్డి, అనపర్తి నరసింహ, అనపర్తి వెంకటేశం, గొర్ల స్వామి యాదవ్, గొర్ల శివలింగంయాదవ్, గొర్ల వెంకటేశం, పులి నరసింహ, నోముల శంకరయ్య, నోముల శంకర్, నాలపట్ల చిన్న రాజు గౌడ్, నోముల స్వామి, పుల్ల నరసింహ, పోతుల భానుచందర్, గొర్ల మల్లేశం, యువకులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగి ప్రవళిగా ఆత్మహత్య చాలా బాధాకరం

## టీవియూవి జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్



**నల్గొండ-అక్టోబర్ 14 (మనం న్యూస్)** నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని టివియూవి జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టపడి పోరాటం చేసిన యువత నేడు నిరాశతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశే మిగిలిన అన్నారు. నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు భార్గవ్,కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# సడక్ బంద్ పిలుపులో భాగంగా రోడ్డుపై బైఠాయించిన బిఎస్పి నాయకులు




**చిట్యాల, అక్టోబర్ 14(మనం న్యూస్ ):** బిఎస్పి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సడక్ బంద్ పిలుపులో భాగంగా ఆత్మహత్యకు పాల్పడిన మర్రి ప్రవళిక కు నివాళులు అర్పిస్తూ, నకిరేకల్ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి పై బైఠాయించారు. ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ తీసుకునే నిర్ణయాల వల్ల అరకొరా సదుపాయాలతో వేలకు వేలు కోచింగ్ సెంటర్ లో ఫీజులు చెల్లించి, ఎంతోమంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతూ చదువుకుంటున్న వారిపట్ల ఉద్యోగ నోటిఫికేషన్లు వాయిదా వేస్తూ, నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని, టీఎస్పీఎస్సీ పై తగు చర్యలు తీసుకోవాలని మేడి ప్రియదర్శిని అన్నారు. రోడ్డుపై బైఠాయించిన బిఎస్పి నాయకులను, కార్యకర్తలను చిట్యాల పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇంచార్జి పంబాల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ ప్రసాద్, జిల్లా నాయకులు వంటేపాక యాదగిరి, గ్యార మారయ్య, పెరిక అభిలాష్, వినోద చారి, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట ఉపాధక్షులు గుని రాజు, నార్కట్ పల్లి మండల కార్యదర్శి మేడి వాసుదేవ్, చుక్క పూజిత గాదె ఎల్లేష్ బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదారే ఇఖమత్ ఖానా సొసైటీ ఆధ్వర్యంలో ఆరు లక్షల రూపాయల స్కాలర్షిప్లు పంపిణీ



**నల్గొండ ,అక్టోబర్ 14(మనం న్యూస్)** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఈఖమత్ ఖానా బహదూర్ ఖాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ప్రతిభగల 177 మంది ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు సుమారు 6 లక్షల స్కాలర్షిప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ చోళ్ళేటి ప్రభాకర్, ఐబిసి ఛానల్ ఎండి ఏచూరి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేయడం చాలా మంచి విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి పనిచేసి ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇదార అధ్యక్షులు జాహేద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు గులం జిలాని, కార్యదర్శి ముంతాజ్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఎండి రజియోద్దీన్, మాజీ జిల్లా అధ్యక్షులు హైమాత్ ఖలీమ్, షాహిద్ అహ్మద్, హఫీజ్ సాజిద్, మునీర్ పాల్గొన్నారు.

# భువనగిరిలో సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటాం



## - పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

**భువనగిరి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఎస్ వి హోటల్లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈనెల 16వ తారీఖున జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు సీఎం రాకను అడ్డుకుంటామని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విసివేసిన బీఎస్పీ పార్టీ బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు తుమ్మేటి మహేష్ సమావేశంని ఉద్దేశించి పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ జిల్లాలో సీఎం కేసీఆర్ అడుగు పెడితే అడ్డుకుంటామని, 16 తారీకు చేపట్టే మీటింగ్ ఎస్సీ, ఎస్టీ బీసీ వ్యతిరేక మీటింగ్ జిల్లాలో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని, మల్ల ఏం చేద్దామని సీఎం వస్తున్నాడని ప్రశ్నించారు. జిల్లాలో త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం జరగలే, జిల్లాకు ఐటి పార్కు లేదు, జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ మెడికల్ ఫార్మసీ కాలేజీలు లేవు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేవు, జిల్లా వాసులకు డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వలేదు, దళిత బంధు అందరికీ రాలేదు, బీసి బందు రాలే, మైనార్టీ బందు దిక్కే లేదు, నిరుద్యోగులను నిండా ముంచిండు ఇవన్నీ నెరవేర్చాకే భువనగిరిలో అడుగు పెట్టాలి లేకపోతే రాళ్ల దాడి చేస్తామని సభను తుక్కుతుక్కు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కడారి అనిల్, పరమేశ్వర్, మూశా వెంకటేష్, బాలరాజ్, వీరయ్య, మల్లేష్, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయవాదుల సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే

**భువనగిరి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయవాదుల సమావేశం భువనగిరి పట్టణంలో స్థానిక హోటల్ వివేరాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అడ్వకేట్, తెలంగాణ రాష్ట్ర డైరీ డవలప్ మెంట్ కో ఓపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ సోమా భరత్ కుమార్ అడ్వకేట్ లతో కలిసి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమైనదని అలాగే రెండు పర్యాయాలు తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో పాటు భువనగిరి నియోజకవర్గంలో నా గెలుపు లో ఎనలేని పాత్ర పోషించినది న్యాయవాదులని గుర్తుచేశారు. ఈసారి కూడా తన గెలుపుకు పూర్తి మద్దతుకోరుతున్నానని అన్నారు.

# కురు వృద్ధురాలు పోతేపాక చంద్రమ్మ మృతి

## వెలుగుపల్లిలో విషాద ఛాయలు



**నల్గొండ- అక్టోబర్ 14 (మనం న్యూస్)** నల్గొండ మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన పోతేపాక చంద్రమ్మ అనే కురువృద్ధురాలు అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. అందరితో కలిసి మెలిసి ఉండే చంద్రమ్మ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో ఆమెను అందరూ గుర్తు చేసుకొని ఏడ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పోతే పాక అనిల్, మహంకాళి శివ, పోతే పాక విజయ్,వినోద్, పోతేపాక సైదులు, జూలకంటి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో దేవతలకు ప్రత్యేక పూజలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఆత్మకూర్ కురుమ సంగం ఆధ్వర్యంలో పెద్దల అమావాస్య సందర్భంగా కురుమ కుల దైవం అయినటువంటి శ్రీ అక్క మహంకాళి, బీరప్ప దేవతలకు దీప దూప నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కురుమ సంగం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు కురుమ ప్రధాన కార్యదర్శి బండ శివాజి కురుమ, పెద్దకురుమ బండ కార్తీక్ కురుమ, షెళోజి కోరే రమేష్ కురుమ, కార్యదర్శి మజ్జిగ బీరయ్య కురుమ, మెంబర్లు మల్ల బీరయ్య కురుమ, కాసరబోయిన సత్తయ్య, ఒగ్గు (బీర్ల )కళాకారుల సంగం జిల్లా సౌంస్కృతిక కార్యదర్శి కోరే అశోక్ కురుమ, కోరే అయ్యలం కురుమ, మజ్జిగ ఎలందర్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



వలిగొండ: బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



ఆత్మకూర్(ఎం):బతుకమ్మ సంబరాల దృశ్యం



చింతపల్లిలో....

**వలిగొండ, అక్టోబర్ 14 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం రాత్రి ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లుగానే ఈసారి కూడా హైస్కూల్లో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి మహిళలు ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సంబరాలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఆటపాటలు నిర్వహించారు. ఈ సంబరాల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా హై స్కూల్ మైదానంలో పెద్ద ఎత్తున లైటింగ్ కూడా ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో కూడా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు అత్యంత ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం వీర్ల చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద చిన్నారుల టపాసుల మోతతో ఆడపడుచుల బతుకమ్మ ఆట పాటలతో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామ ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, స్థానిక అఖిల పక్ష నాయకులు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి అక్టోబర్ 14(మనం న్యూస్):** చింతపల్లి మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పాటలు పాడుతూ బతుకమ్మ విశిష్టతను వివరించారు. విద్యార్థుల కు సెలవులు ప్రకటించడంతో, గ్రామాలలోకి వచ్చిన బంధువులు, మహిళలతో గ్రామాలలో పండుగ



చింతపల్లిలో....

వాతావరణం ఏర్పడ్డది. వెంకటేశ్వర నగర్ (మాల్) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, సర్పంచ్ కొండూరు .శ్రీదేవి శ్రీనివాస్ గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో చైర్మన్ మల్లోజు.జెగన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. .గొల్లపల్లి గ్రామంలో జడ్పిటిసి కంకణాల .ప్రవీణ వెంకటరెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కంకణాల కుటుంబ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**వేములపల్లి అక్టోబర్ 14(మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకైనా బతుకమ్మ వేడుకల్లో భాగంగా తొలి రోజైన శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మను మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే



బీబీనగర్‌లో....

పొలాల గట్ల వద్దకు వెళ్లి తంగేడు, గునుగు,గడ్డి పూలను సేకరించి బతుకమ్మను అందంగా అలంకరించి వాటిపై గౌరమ్మని పెట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లోని మహిళలు బతుకమ్మలతో గ్రామ కూడలికి చేరుకొని వాటిని ఒక దగ్గరగా చేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడి పాడి అనంతరం గ్రామ సమీపంలోని చెరువులు, కుంటలలో బతుకమ్మలను వదిలి ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, అని రెడ్డి నాగలక్ష్మి, దేశి రెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్: అక్టోబర్14, (మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతికి, ఆచార



వేములపల్లిలో....

వ్యవహారలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు బతుకమ్మ పండుగ మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ (పెత్రమాస బతుకమ్మ) పండుగ జరుపుకుంటారు. గ్రామాల్లో మహిళలు ఉదయం నుంచే తీరొక్క పూలతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించారు. వయో భేదాన్ని మరిచి చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలందరూ ఆనందోత్సహాల మధ్య బతుకమ్మలు చేతబట్టి కోలాటం, ఉయ్యాల, డీజే పాటలతో బతుకమ్మ తల్లిని కొలుస్తూ ఆడి, పాడారు. గ్రామాల్లోని ఆలయాల వద్ద ఎంగిలి బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ సరదాగా గడిపారు.

## చింతపల్లి పోలీసులు ముమ్మర తనిఖీలు

### 180000 సీజ్.. చింతపల్లి ఎస్సై డి.సతీష్ రెడ్డి

**చింతపల్లి అక్టోబర్ 14(మనం న్యూస్):** ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎస్సై డి.సతీష్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ 50వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే సంబంధించిన పత్రాలు చూపించాలని ఆయన అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. వాహన తనిఖీలో భాగంగా చింతపల్లి శివారులో ముగ్గురు వ్యక్తుల నుండి 1,80,000 సీజ్ చేసినట్లు తెలిపారు.



ఇస్లావత్.వంశీ 55000 ,, శ్రీ గిరి,, చక్రవర్తి .నాగార్జునసాగర్ రూ.75000 బత్తుల .శివరాజు మాచర్ల మండలం ఆంధ్రప్రదశ్ 50 వేలు.. స్వాధీనం చేసుకున్నారు.

## గ్యారంటీ స్కీంలను గడపగడపకు వివరించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి

**వేములపల్లి అక్టోబర్ 14(మనంన్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్, గ్యారంటీ స్కీములను గడపగడపకు వివరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువత కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నేషనల్



కోఆర్డినేటర్ దాసరి రవితో కలిసి యూత్ డిక్లరేషన్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వృద్ధులకు, వితంతువులకు రూ 4 వేల పింఛన్, మహిళలకు500 లకే వంట గ్యాస్ అందిస్తుందన్నారు.అదేవిధంగా రైతుల కు రెండు లక్షల వరకు రుణమాఫీ కచ్చితం గా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుఎస్.కె అజార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము వెంకన్న, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల పెద్ద సైదులు, బొంగర్ల వినోద్, పుట్టల గురువయ్య, పాల్వాయి నగేష్, మిన్నయ్య, చంటి,శ్రీకాంత్, విజయ్ పాల్గొన్నారు.